పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలి



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్

బండ్లగూడ: 7వ డివిజన్‌లోని పద్మశ్రీహిల్స్ కాలనీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్య యాదవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చిత్రలేఖనంతో వ్యక్తిత్వ వికాసం పెరుగుతుంది


చిత్ర లేఖన ప్రదర్శనలో విద్యార్థులు

బండ్లగూడ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మురారి గృహ సముదాయంలో వినాయక చవితి సందర్భంగా మహాగణపతి భజే చిత్ర ప్రదర్శనను ఆదివారం ప్రముఖ కళాకారిణీ, అధ్యాపకురాలు అన్నమరాజు ఉషానాగశ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన గణపతి చిత్రలేఖనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిత్రలేఖనం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. మొత్తం 160 చిత్రాలు ప్రదర్శనలో ఉంచామని చిత్రకారులు, ప్రదర్శన నిర్వాహకులు అక్కిరాజు శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మురారి సంస్కృతిక కార్యదర్శి ఉషానాగశ్రీ, శ్రీనాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అంధులకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయాన్ని అందించిన కోకాపేట ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

మణికొండ: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగ కోకాపేట ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు వినూత్న కార్యక్రమాలకు తెరలేపారు. వారం రోజుల క్రితం యువకులంగా 84 యూనిట్ల రక్తదానం చేశారు. ఆదివారం నిమజ్జనోత్సవం సందర్భంగా అంధులకు రూ. 15వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను రాబోయే రోజుల్లో కూడా నిర్వహిస్తామన్నారు.

ఘనంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

ప్రధాన వినాయకుల నిమజ్జనం మంగళవారం

- నిమజ్జన ఏర్పాట్లు చేసుకుంటున్న నిర్వాహకులు
- తీన్‌మార్ స్టెప్పులతో నిమజ్జనాలకు తరలిన గణపతులు

మణికొండ: గత 9 రోజుల క్రితం ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. దీంతో ఆదివారం పలు మండపాలలో వినాయకునికి హోమాలు, అన్నదానాలు, ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున నిర్వహించి రాత్రికి నిమజ్జనాలకు తరలించారు. అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయకులను ఆదివారం నిమజ్జనానికి తరలించగా గ్రామాల ప్రధాన ఆలయాలలో ప్రతిష్ఠించిన ప్రతిమలను మంగళవారం హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆదివారం నిమజ్జనం చేసిన వినాయకులను మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెక్నాంపూర్‌లో ఏర్పాటు చేసిన నిమజ్జన సాగర్‌లో నిమజ్జనం చేశారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కోకాపేట చెరువులో తీన్‌మార్ స్టెప్పులు, బ్యాండ్ మేలాలతో నిమజ్జనం చేశారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లోని తిరుమల గార్డెన్స్ కాలనీలో జరిగిన గణపతి పూజల్లో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ పూజల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన గణేష్ నవరాత్రులలో డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గగన్ పహాడ్ విలేజ్‌లోని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో యూత్ సభ్యులు ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.


హైదర్షాకోట్‌లోని మేఘనా రెసిడెన్సీలో..


రాజేంద్రనగర్‌లోని పోచమ్మ బస్తీ గణేష్ లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న తీగపురం ప్రియాన్ని కుటుంబసభ్యులు


పుప్పాలగూడ పూజలో బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం


నెక్నాంపూర్‌లో మణికొండ మున్సిపల్ చైర్మన్ తదితరులు


నార్సింగిలో నిమజ్జన ఊరేగింపులో కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ తదితరులు


నార్సింగిలోని ముప్పా ఇనసిగ్నియాలో పూజల్లో భక్తులు


నెక్నాంపూర్ పూజలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు


పుప్పాలగూడ సాయిరాం కాలనీలోని పూజలో కాలనీ వాసులు


మణికొండ కేపీఆర్ కాలనీ వినాయక పూజలో కాలనీ వాసులు


మణికొండ క్వార్టర్స్ గణేష్ పూజలో కాలనీ వాసులు


లెగసీ అసోసియేషన్ హైదర్‌గూడ..


ఓంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని పూజల్లో భక్తులు


యాదవ మిత్ర కాలనీలో గణపతికి హారతి ఇస్తున్న మహిళలు


తిరుమల గార్డెన్స్ కాలనీలోని పూజల్లో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తదితరులు


మణికొండ నవజ్యోతి పూజలలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, నేతలు


గణేష్ పూజలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


అత్తాపూర్ వినాయక ఉత్సవాల్లో భక్తులు


శంషాబాద్ వివేకానంద కాలనీలో పల్లకిసేవలో ప్రకృతి వరసిద్ధి వినాయకుడు


హైదర్‌గూడ సర్దార్ వల్లభాయ్ పటేల్ యూత్ అసోసియేషన్ మండపంలో యువకులు

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అత్తాపూర్: డివిజన్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాద విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించగా, డివిజన్ సభ్యత్వం ఇంచార్జీ నందకిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో కనీసం 30 వేల మంది సభ్యులను చేయడమే మా లక్ష్యమని అన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం హైదర్‌గూడ వై-జంక్షన్ వద్ద నుంచి ప్రారంభించడం జరిగిందని, ప్రతి కార్యకర్త కనీసం 100 మందితో సభ్యత్వం చేయించాలని కోరారు. ప్రతీ ఇంటి నుంచి ఒక బీజేపీ కార్యకర్తలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, జిల్లా సభ్యత్వ కో-కన్వీనర్ కొమురయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సుధాకర్, శ్రీధర్ తదితరులున్నారు.

మంచిరేవుల మాజీ ఉపసర్పంచ్ మృతి


కృష్ణభగవాన్‌రెడ్డి (ఫైల్)

మణికొండ: గత 6 నెలలుగా పేగు క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతున్న నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణభగవాన్‌రెడ్డి (50) శనివారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. 2014 సంవత్సరం నుంచి 2019 సంవత్సరం వరకు ఆయన గ్రామానికి ఉపసర్పంచ్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్నారు. ఆయన మృతితో ఒక్కసారిగా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆదివారం సాయంత్రం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా, ఆయన భౌతిక కాయానికి పెద్ద ఎత్తున గ్రామస్థులు, పలువురు కాంగ్రెస్ నాయకులు అంతిమ నివాళులు అర్పించారు.

ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్ రూ.10 లక్షలు అందజేత

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్, మానవియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అండ్ ఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్ (హైదరాబాద్), రోటరీ క్లబ్ (హైదరాబాద్ డెక్కన్)లు సంయుక్తంగా రూ.10 లక్షల వ్యయంతో పాఠశాలలో బాలికలు, బాలురలకు విడివిడిగా 9 మరుగుదొడ్లను, 9 వాటర్ సంప్ (10 వేల లీటర్లు), అసెంబ్లీ షెడ్, 2000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించి మేనేజింగ్ డైరెక్టర్ గౌరీ శంకర్ చేతుల మీదుగా పాఠశాల యజమాన్యానికి అందించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌ప్రసాద్, అధ్యక్షులు శ్రీనివాస బాబు, సెక్రటరీ జగదీశ్వర్, రోటరీ క్లబ్ డెక్కన్ ప్రెసిడెంట్ జస్సీ, రోటోరియన్లు, హెడ్ మాస్టర్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు టాయిలెట్లను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

అధ్యాపకులు పాఠశాల హెడ్ మాస్టర్, యజమాన్యం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వసతులైన గ్రిల్స్, దృశ్య శ్రావణ సామాగ్రిని బహుకరించాలని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరారు.

మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు


ముస్లింకు శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణారెడ్డి

మణికొండ: ముస్లిం పండగైన జాననే ఈ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో ఆదివారం ఘనంగా జరిగాయి. మైనార్టీ నాయకుడు బషీర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నాయకులు శ్రీరాములు, కుమార్ తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.లక్షలు పలికిన లడ్డూలు

మణికొండ: వినాయక నవరాత్రులలో భాగంగా గణపతి చేతిలో ఉండి పూజలు అందుకున్న లడ్డూలు లక్షలు పలికాయి. లడ్డూలను దక్కించుకునేందుకు ప్రతి మండపంలో భారీ పోటీ నెలకొంది. వినాయకుడి లడ్డూను వేలం పాటలో కొనుగోలు చేస్తే అన్ని రకాలుగా మంచి జరుగుతుందనే నమ్మకంతో పలువురు కొనుగోలుకు పోటీపడతారు. గ్రామాల ఆలయాల్లో నెలకొల్పిన వినాయకుల చేతుల్లోని లడ్డూలకు మరింత డిమాండ్ ఉంటుంది. వాటిని మంగళవారం వేలం వేయనున్నారు. ఆదివారం అపార్ట్‌మెంట్‌లు, గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీ అసోసియేషన్‌లు ఏర్పాటు చేసిన వినాయకుల లడ్డూలను వేలం పాట నిర్వహించి అనంతరం ఆట పాటలు, తీన్ మార్ డ్యాన్స్‌లతో గణేష్‌ను శోభాయమానంగా నిమజ్జనాలకు తరలించారు. ఈ కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి.


కోకాపేట మర్ద విలేజి లడ్డూ రూ. 10లక్షలకు తీసుకున్న అసోసియేషన్ నాయకులు


ఆనంద పోయెట్రీ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డూ రూ. 4.50 లక్షలకు సొంతం చేసుకున్న అధ్యక్షుడు నీలేష్‌ప్రసాద్ కుటుంబం

పోటాపోటీగా లడ్డూ వేలాలు


ఎమ్మెల్యే చేతుల మీదుగా లడ్డును అందుకున్న సంకూరి జయప్రకాష్

మైలార్‌దేవ్‌పల్లి: గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కాటేదాన్ గణేష్ నగర్ శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డును పద్మశాలిపురం గ్రామానికి చెందిన సంకూరి జయప్రకాష్ 2లక్షల 20వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా లడ్డును సంకూరి జయప్రకాష్ తనయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంకూరి జయప్రకాష్, తిరుమల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్టీసీ డిపోలోని గణేష్ లడ్డూను దక్కించుకున్న కంట్రోలర్ అనంతయ్య


బాలాజీ యూత్ అసోసియేషన్ లడ్డూను రూ. 20,500 లకు దక్కించుకున్న కుమార్, లడ్డూను కైవసం చేసుకున్న భక్తుడు

రాజేంద్రనగర్: హైదరాబాద్ శివార్లలో మరో 2 రోజుల్లో గణేష్ ఉత్సవాలు ముగియనున్న క్రమంలో లడ్డూ వేలం పాటలు ఊపందుకున్నాయి. కొన్ని చోట్ల లక్షల రూపాయలు, కొన్ని ప్రాంతాల్లో వేల రూపాల్లో గణేష్ లడ్డూ పలికింది. అత్తాపూర్ లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్‌మెంట్‌లో వేలం పాటలో లడ్డూను రూ.1.30 లక్షలు పలికింది. అపార్ట్‌మెంట్ నివాసి గౌతమ్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్నాడు. అదే విధంగా బన్సీలాల్‌నగర్ బుద్వేల్‌లో శ్రీ బాలాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను గీతా హోటల్ వ్యాపారి అజీ కుమార్ రూ.20,500లకు కైవసం చేసుకున్నాడు. ఆర్టీసీ డిపోలో నెలకొల్పి విఘ్నేశ్వరుడి లడ్డూను కంట్రోలర్ అనంతయ్య కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అత్తాపూర్: బులోరా వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి పీవీఎస్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపిల్లర్ నంబర్-266 వద్ద బులోరా వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. హసన్‌నగర్‌కు చెందిన మోసిన్ మరో వ్యక్తితో బైక్(టీఎస్07కె ఈ8596) పై ఆరంఘర్ వైపు వెళ్తుండగా వెనుకాల నుంచి వేగంగా వచ్చిన బులోరా వాహనం (కెఎ34సి9665) ఢీ కొట్టింది. స్థానికులు సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గాయాలకు గురైన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించారు.